



# నిజం చెపుతాం

Nijam Cheputham    తెలుగు దినపత్రిక





సూర్యాపేట | బుధవారం | 01-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 319 | పేజీలు: 4 | వెల: రూ.1/-










INTUC పిట్ కార్యదర్శి RK 6















**హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో అగ్ని ప్రమాదం**

హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రాజరాజేశ్వరి కాలనీలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లోని తొమ్మిదో అంతస్తులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలియగానే ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది.గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే అగ్ని ప్రమాదం జరిగినట్లుగా స్థానికులు చెబుతున్నారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**న్యూఇయర్ పేరుతో వచ్చే లింక్స్ పట్ల జాగ్రత్త**

న్యూఇయర్ పేరుతో వచ్చే లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు హెచ్చరించారు. 2025 కొత్త ఏడాది నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు న్యూఇయర్ పేరుతో లింక్స్‌ను పంపించి ఓపెన్ చేయమని చెప్పే ఆస్కారం ఉంటుందని, అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయవద్దని సూచించారు.

సూర్యాపేట | బుధవారం | 0101-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 318 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## దిల్ రాజు ఆంధ్రాలో సినిమా అభివృద్ధికి పని చేయడం సిగ్గుచేటు

- పరిశ్రమను ఆంధ్రాకు తరలించే టాస్క్‌లో బాగా పని చేస్తున్నారని ఎద్దేవా
- అనవసర రాజకీయాలను ఆపాదించవద్దన్న మేడే రాజీవ్ సాగర్
- పరిశ్రమను కాపాడాలనుకుంటే కొండా సురేఖ వ్యాఖ్యలపై స్పందించాలని డిమాండ్
- సంధ్య థియేటర్ ఘటనలో తప్పు ఎవరిదో చెప్పాలని నిలదీత

హైదరాబాద్,డిసెంబర్31,(నిజం చెపుతాం) తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా ఉన్న దిల్ రాజు ఆంధ్రాలో సినిమా అభివృద్ధికి పని చేయడం సిగ్గుచేటని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సినిమా పరిశ్రమపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను దిల్ రాజు సమర్థిస్తున్నారా? అని నిలదీశారు. ఈ మేరకు ఈరోజు ఓ ప్రకటనను విడుదల చేశారు. పరిశ్రమను ఆంధ్రాకు తరలించే టాస్క్‌లో మీరు బాగా కృషి చేస్తున్నారని దిల్ రాజును ఉద్దేశించి ఎద్దేవా చేశారు.సినిమాలకు కేరాఫ్ అడ్రస్ విజయవాడ అని తెగపొగుడుతున్నారని... కానీ సినిమాలకు, విజయవాడకు ఏమైనా సంబంధం ఉందా? అని నిలదీశారు. కేటీఆర్‌ను విమర్శించే ముందు దిల్ రాజు మేం అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమను అనవసర వివాదాల్లోకి లాగవద్దంటూ తమకు అనవసర రాజకీయాలను ఆపాదించడం సరికాదన్నారు.దిల్ రాజు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ హోదాలో లేఖ రాశారని, ఆ పదవిని కాంగ్రెస్ ఇచ్చిందని గుర్తుంచుకోవాలన్నారు. దిల్ రాజు ప్రొడ్యూసర్ హోదాలో లేఖ రాసి ఉంటే... పరిశ్రమను కాపాడాలనే ఉద్దేశం ఉందని భావించి ఉండేవాళ్లమని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పదవిలో ఉండి ఆయన లేఖ రాశారన్నారు. చిత్ర పరిశ్రమను కాపాడాలనుకునే ఉద్దేశమే ఉంటే నటి సమంతపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై స్పందించాలన్నారు.మంత్రి వ్యాఖ్యలను మీరు సమర్థిస్తున్నారా? అని నిలదీశారు. ఈ విషయంలో చిత్ర పరిశ్రమ తరఫున మీ వైఖరి ఏమిటో చెప్పాలన్నారు. సంధ్య థియేటర్ ఘటనలో తప్పు అల్లు అర్జున్‌దా? లేక ప్రభుత్వానిదా? చెప్పాలని ప్రశ్నించారు. కమాండ్ కంట్రోల్ రూంలో మీటింగ్ తర్వాత అల్లు అర్జున్ కేసు ఎందుకు అటకెక్కిందని నిలదీశారు. మీ మధ్య జరిగిన ఒప్పందమేమిటో చెప్పాలన్నారు.

## జనవరి 4న తెలంగాణ
# కేబినెట్ సమావేశం

- సచివాలయంలో సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం
- రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశం
- ఇళ్ల నిర్మాణానికి సబ్సిడీ రేటుతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేసే అంశంపై చర్చ



హైదరాబాద్,డిసెంబర్31,(నిజం చెపుతాం) వచ్చే జనవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆ రోజున సాయంత్రం నాలుగు గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది.సంక్రాంతి పండుగ తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ కేబినెట్ సమావేశంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేటుతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలనే ప్రతిపాదనపై కేబినెట్ చర్చించే అవకాశముంది. అలాగే విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికపై చర్చించనున్నారు. యాదగిరిగుట్ట దేవాలయానికి టీటీడీ తరహా బోర్డును ఏర్పాటు చేసే దిశగా కేబినెట్ ఓ నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలే ఎక్కువ

- అభయ హస్తం ప్రజలను భయపెట్టే హస్తంగా మారిందని ఎద్దేవా
- కేసీఆర్ కిట్లు ఇస్తే రేవంత్ రెడ్డికి తిట్లు వస్తున్నాయన్న హరీశ్ రావు
- రేవంత్ బ్రదర్స్ రాజ్యాంగేతర శక్తిగా మారారని ఆగ్రహం



హైదరాబాద్,డిసెంబర్31,(నిజం చెపుతాం) 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం విజయాల కన్నా వైఫల్యాలే ఎక్కువగా ఉన్నాయని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్... ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ప్రజలకు కోటి ఆశలు చూపిన కాంగ్రెస్ కనీసం కూట్లో రాయి కూడా తీయలేదన్నారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... అభయ హస్తం ప్రజలను భయపెట్టే, బాధపెట్టే హస్తంగా మారిందన్నారు.ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఏడాది దాటినా చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది పాలన తర్వాత అనేక సర్వే ఏజెన్సీలు ప్రజల మూడ్‌ను తెలుసుకునే ప్రయత్నం చేశాయని, కానీ ఏ సర్వేలోనూ రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తిడుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిక్లరేషన్ అమలు చేసే బదులు... డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు.కేసీఆర్ హయాంలో ప్రజలకు కిట్లు ఇస్తే... ఇప్పుడు రేవంత్‌కు తిట్లు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఎన్నికలప్పుడు బోగస్ మాటలు చెప్పారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలకు కమీషన్ల మీద ధ్యాసే తప్ప కమిట్‌మెంట్ లేదన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను వక్రమార్గం పట్టిస్తున్నారన్నారు. తెలంగాణలో అంబేద్కర్ రాజ్యాంగం పోయి అనుముల రాజ్యాంగం వచ్చిందని విమర్శించారు. అసెంబ్లీలో కూడా అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారురేవంత్ బ్రదర్స్ రాజ్యాంగేతర శక్తులుగా మారిపోయారని మండిపడ్డారు. హైడ్రా పేరిట సామాన్యులకు నిద్ర లేకుండా చేస్తున్నారన్నారు. దీంతో హైదరాబాద్ ఇమేజ్ డ్యామేజ్ అయిందని నిప్పులు చెరిగారు. ప్రజల బతుకులు మారుస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ తల్లిని మార్చిందని విమర్శించారు. అవకాశవాదానికి రేవంత్ రెడ్డి మారు పేరుగా నిలిచిపోయాడని ఎద్దేవా చేశారు.తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల స్నేహం ఈ ఏడాది మరింత బలపడిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చిన్న రిపేర్ కూడా చేయలేదని మండిపడ్డారు. లగచర్ల ఘటనలో సీఎం భూ దందా బయటపడిందన్నారు. ఈ కేసులో అన్యాయంగా అమాయకులను అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో అయినా ఫార్మా అయినా ప్రభుత్వానికి ఓ విజన్ లేదని విమర్శించారు. ఏడాదిలోనే కాంగ్రెస్ కాలకేయ అవతారం, రేవంత్ రావణాసుర రూపం బయటపడిందన్నారు.

# హైదరాబాద్‌లో కూల్చివేతలు...

## - హైడ్రాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

- ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా తీరుపై ఆగ్రహం
- నోటీసులు జారీ చేసిన 24 గంటల్లోపే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీత
- ఇలాగే వ్యవహరిస్తే కమిషనర్‌ను కోర్టుకు పిలిపిస్తామని హెచ్చరిక



హైదరాబాద్,డిసెంబర్31,(నిజం చెపుతాం) హైడ్రాపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై తీవ్రంగా స్పందించింది. నోటీసులు జారీ చేసి కనీసం 24 గంటలు కూడా గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని అసహనం వ్యక్తం చేసింది.కూల్చివేతలపై హైడ్రా కమిషనర్‌కు గతంలో స్పష్టంగా చెప్పినప్పటికీ అదే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే వ్యవహరిస్తే మరొకసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారంటూ ఖాజాగూడలో హైడ్రా ఈరోజు నిర్మాణాలను కూల్చివేసింది. దీనిని సవాల్ చేస్తూ మేకల అంజయ్య, మరికొంతమంది హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు.విచారణ సందర్భంగా నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోపే కూల్చివేసినట్లు హైకోర్టు గుర్తించింది. 24 గంటలే సమయం ఇస్తే ఎలా? నోటీసులు జారీ చేసిన బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని హైకోర్టు ప్రశ్నించింది. ఆక్రమణల తొలగింపుకు సంబంధించి చట్ట ప్రకారమే చర్యలు

# అప్పటి వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దు: హైకోర్టు

- ఫార్ములా ఈ-రేస్ కేసులో క్వాష్ పిటిషన్ వేసిన కేటీఆర్
- సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు
- కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపు



హైదరాబాద్,డిసెంబర్31,(నిజం చెపుతాం) ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో స్వల్ప ఊరట దక్కింది. ఈ కేసులో తీర్పు వెల్లడించే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. ఫార్ములా రేసు కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు సుదీర్ఘ విచారణ జరిగింది. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనలు ముగిసిన అనంతరం హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. ఈ మేరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. ఇటీవల, క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ నెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. అయితే దర్యాప్తును కొనసాగించవచ్చని ఏసీబీకి సూచించింది. పది రోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ డిసెంబర్ 27కు వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణను నేటికి (డిసెంబర్ 31) వాయిదా వేసింది. ఈరోజు సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవా రత్న నేషనల్ అవార్డు అందుకున్న డాక్టర్ మూసా ఆలీ ఖాన్



మిర్యాలగూడ డిసెంబర్ 31 (నిజం న్యూస్)మనం ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కడపగండ్ల చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన హానరరీ డాక్టరేట్ అవార్డుల కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవా రత్న నేషనల్ అవార్డు 2024ను మిర్యాలగూడకు చెందిన డాక్టర్ మూసా ఆలీ ఖాన్ అందుకున్నారు. ఈ వేడుకలో సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న వారికి ప్రత్యేకంగా అవార్డులు అందజేశారు. డాక్టర్ చక్రవర్తి మరియు డాక్టర్ మూసా ఆలీ ఖాన్ చేతులమీదుగా అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, మాజీ కేంద్ర మంత్రి వేణు గోపాల చారి, డాక్టర్ కటకం భాస్కర్ గుప్త తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ, ఈ అవార్డు తనకు గర్వకారణంగా ఉందని, కొత్త సంవత్సరంలో మరింత సేవా కార్యక్రమాల్లో పాల్గొని తన బాధ్యతను నెరవేరుస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం వార్షిక ముగింపు వేడుకగా జరిపారు.

# నూతన సంవత్సరంలోనైనా రిజర్వేషన్లు అమలు అవుతాయా?

## -తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ



మిర్యాలగూడ డిసెంబర్ 31 (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అంశం 2025 నూతన సంవత్సరంలోనైనా అమలవుతుందా అనే సందేహం వ్యక్తమవుతోంది. ఈ మేరకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ తమ ఆందోళనను మీడియా ముందు వ్యక్తపరచారు.తాను మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీలు బీసీల రిజర్వేషన్ల హామీలను ఓటు బ్యాంకు అవకాశంగా ఉపయోగించుకుంటున్నాయన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించాలన్న హామీని అధికారంలో ఉన్న పార్టీ ఇప్పటికీ అమలు చేయలేదని పేర్కొన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ కూడా ఇప్పుడు రిజర్వేషన్ల అంశాన్ని ప్రచార హంగామాగా మార్చిందని విమర్శించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించినప్పటికీ, ఎన్నికల తర్వాత బీసీ హక్కులను తేలికగా విస్మరిస్తోందని అన్నారు. ఈ పరిణామాలు చూస్తూ ఉంటే రిజర్వేషన్ల అమలు ఎప్పటికీ సాధ్యం కానట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రిజర్వేషన్ల ప్రకటన చేయకపోతే, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి అన్ని రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెబుతారని పోగుల సైదులు గౌడ్ హెచ్చరించారు. బీసీ హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమం మొదలవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామకృష్ణంరాజు, రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల శాఖ ఈఈ లక్ష్మణ్ బాబు సస్పెన్షన్

## - మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు చర్యలు



మిర్యాలగూడ డిసెంబర్ 31(నిజం న్యూస్ )హైదరాబాద్‌లోని జల సౌదాలో ఈరోజు నిర్వహించిన పార్లమెంటరీ ఇరిగేషన్ రివ్యూ సమావేశంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ నీటిపారుదల శాఖ ఈఈ లక్ష్మణ్ బాబు నిర్లక్ష్యం పై మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఫిర్యాదు చేశారు. లక్ష్మణ్ బాబు స్థానికంగా అందుబాటులో ఉండకపోవడం, ఎత్తిపోతల పథకాల పనుల్లో అలసత్వం, నీటిపారుదల వ్యవహారంపై నిర్లక్ష్యం వహించడంపై పలువురు తీవ్రంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి లక్ష్మణ్ బాబును సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ సిఈ అజయ్ మాట్లాడుతూ, శాఖలో పనిచేసే ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సచించారు. బాధ్యతారాహిత్యం బహిర్గతం – వెంటనే చర్యలు తీసుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# ఎమ్మెల్యే వేములవీరేశం పత్రిక సమావేశ



డిసెంబర్ 31 ( నిజం న్యూస్ నకిరేకల్ ) పట్టణంలోని శ్రీ సత్య సాయి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పత్రిక సమావేశం పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మాజీ డైరెక్టర్ పూజార్ల శంబయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సునీత శ్రీనివాస్ నాలుగవ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ మార్కెట్ చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డి మరియు ఐదు మండలాల పత్రిక ప్రతినిధులు పాల్గొన్నారు ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ సంవత్సరకాలం అయిందని ఈ సంవత్సర కాలంలో నకిరేకల్ నియోజకవర్గంలో పలు సంక్షేమ కార్యక్రమాలు రుణమాఫీ సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు ఆర్ఎంబి రోడ్ల విస్తరణ స్వచ్ఛభారత్ వివిధ కార్యక్రమాల గాను 1238 కోట్ల 57 లక్షల రూపాయలు సాంక్షన్ చేయడం జరిగింది ఇవే కాకుండా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు మరియు మూసి ప్రక్షాళన మూసి సుందరీ కరణ బ్రాహ్మణ వెల్లంల మరియు పిన్నయపాలెం ప్రాజెక్టులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని చెప్పారు అలాగే నకిరేకల్ పట్టణంలోని వంద పడకల హాస్పిటల్ పూర్తి చేస్తామని నకిరేకల్ పట్టణంలోని ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర ట్రాఫిక్ సమస్యను క్లియర్ చేస్తామని వివిధ మండలాలలో ఉన్న ప్రతి సమస్యను పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల మనలను పొందుతామని చెప్పారు

# మిర్యాలగూడకు ఎస్పీ స్థాయి అధికారి ని నియమించాలి



## – జిల్లా సాధన సమితి డిమాండ్

మిర్యాలగూడ డిసెంబర్ 31 (నిజం న్యూస్) మిర్యాలగూడ: మిర్యాలగూడ జిల్లా సాధన సమితి నాయకులు మారం శ్రీనివాస్, మాలోధ్ దశరథ్ నాయక్ లు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, మిర్యాలగూడను ప్రత్యేక ప్రాంతంగా గుర్తించి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, అలాగే శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎస్పీ స్థాయి అధికారిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ, “మిర్యాలగూడను జిల్లా స్థాయి హోదాగా గుర్తించి ఐఏఎస్ అధికారిని నియమించడం వల్ల సమస్యలు కొంతవరకు పరిష్కారం అయ్యాయి. అయితే, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఇక్కడ ఎస్పీ స్థాయి అధికారిని నియమించాలి. దేవరకొండ వంటి ప్రాంతాల్లో ఏఎస్పీ స్థాయి అధికారిని నియమించగా, మిర్యాలగూడకు కూడా అలాంటి అవకాశాన్ని కల్పించడం అవసరం” అని అభిప్రాయపడ్డారు.వారు ఇంకా మాట్లాడుతూ, “ప్రజలు తమ సమస్యలను ఇక్కడే చెప్పుకునే అవకాశం కల్పించడంతో పాటు పరిపాలన సౌలభ్యం ఏర్పడుతుంది. ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లే భారం తగ్గుతుంది” అని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సాధన సమితి నాయకులు దాసరాజు జయరాజు, కోలా సైదులు, అంజయ్య, కుక్కల సతీష్ గౌడ్, జోసెఫ్, నగేష్, శ్రీధర్, మురళీ, సైద నాయక్, ఉషనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు పోతున్న పాలకులకు పట్టదా...?



## - ఇంకా ఎన్ని ప్రాణాలు పోయిన తర్వాత అండర్ పాస్ నిర్మాణం చేపడతారు..?
## - ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలిలి
## - సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 31(నిజం చెపుతాం)అనేక మంది ప్రయాణికులు తమ కుటుంబాలకు బాధ్యత వహించే వాళ్ళు హైవే రోడ్డు దాటుతూ..ప్రాణాలు పోగొట్టుకుంటే ఈ పాలకులకు పట్టదా..? ఇంకా ఎన్ని ప్రాణాలు పోయిన తర్వాత అండర్ పాస్ నిర్మాణం చేపడతారని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. ఇప్పటికైనా అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ ఐటిఐ ముందు రెండవ రోజు నిరసన దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ దీక్షలకు ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ...రామకృష్ణాపురం, పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు జాతీయ రహదారిని దాటి రాకపోకలు కొనసాగించడానికి అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడంతో తమ ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని రాకపోకలు కొనసాగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఒక రోడ్డు నిర్మాణం జరుగుతున్నప్పుడు ఆ రోడ్డు దాటి ఇతర గ్రామాలకు ప్రజలు ఏ విధంగా పోయి వస్తారో అనే ఇంగిత జ్ఞానం కనీసం నాటి నేటి పాలకులకు లేదా అని అన్నారు. ఆయా గ్రామాల ప్రజలు తమ బతుకు తెరువు కోసం,విద్య కోసం,వైద్యం కోసం, ఉపాధి కోసం భువనగిరి పట్టణానికి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా తప్పదని మరి ఇలాంటి పరిస్థితులలో సరైన రోడ్డు మార్గం లేకపోతే ఎట్లా వల్లా బతుకులు గడుస్తాయని ప్రశ్నించారు. ఈ రోడ్డు మార్గంలో అండర్ పాస్ నిర్మాణానికి పెద్ద ఖర్చు కూడా కాదని అండర్ పాస్ నిర్మాణానికి అనేక అవకాశాలు ఉన్నాయని వారు సూచించారు. ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు, జిల్లా కలెక్టర్,స్థానిక పార్లమెంట్ సభ్యులు వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి అండర్ పాస్ నిర్మాణం కోసం తగిన బాధ్యత తీసుకోవాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి అండర్ పాస్ నిర్మాణం జరిగే వరకూ ఆయా గ్రామాల ప్రజల ప్రక్షాళన తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పట్టణం హనుమాన్ వాడుకు సంబంధించిన అనేక మంది వృత్తిదారులు,రాయి కొట్టుకొని కార్మికులు, పొలాల దగ్గరికి వెళ్లే రైతాంగం ఈ హైవే రోడ్డు దాటుతూ చాలామంది ప్రమాదల గురయ్యారని, ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అనేకమంది ఆయా గ్రామాల సంబంధించిన ప్రజలు రోడ్డు దాటుతూ యాక్సిడెంట్స్ లో 25 మందికి పైగా ప్రాణాలు పోగొట్టుకున్నారని, 80 మందికి పైగా కాళ్లు, చేతులు విరిగి శత గాత్రులుగా మారారి వారి కుటుంబాలు కూడా నేటికీ అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలకు సంబంధించిన పెద్దలు ఐక్యంగా అండర్ పాస్ నిర్మాణం చేపట్టే వరకు పోరాటాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బీఎస్పీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య,రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు,సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద,మున్సిపల్ మాచి చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,బిఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్,మండల అధ్యక్షులు జనగాం పాండు,మాజీ ఎంపిటిసి అబ్బగాని వెంకటేష్, యువజన సంఘం జిల్లా నాయకులు ర్యాకల శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్,సిపిఎం మండల నాయకులు పెంచికల్ పహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ సిలివేరి ఎల్లయ్య,రైతు సమన్వయ మండల మాజీ కన్వీనర్ కంచి మల్లయ్య పాల్గొని మాట్లాడగా ఇంకా ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు మందడి సిద్ధారెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు సిలువేరు మధు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య,సిపిఎం శాఖ కార్యదర్శులు సుబ్బురు పోషయ్య, కూకుట్ల కృష్ణ,బోడ ఆంజనేయులు,ఏదునూరి వెంకటేష్, మచ్చ భాస్కర్,బోనగిరి సోమయ్య,బోనగిరి చంద్రమౌళి,పిట్టల కృష్ణయ్య, రాములు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.అనంతరం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీని,కన్వీనర్ సిలివేరి ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సామాజిక విజ్ఞాన కేంద్రాలు శాస్త్రీయ విజ్ఞానం పంచాలి

## - రంగవల్లి స్మృతిలో ప్రజలను చైతన్యం చేయాలి
## - అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఏ.సి.ఎఫ్) గౌరవ అధ్యక్షురాలు విమలక్క



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 31(నిజం చెపుతాం)డిసెంబర్ 31వ తేది 2024 నాడు ప్రజా ఉద్యమాల్లో ప్రాణాలర్పించి నవంబర్ 11,2024 నాటికి 25వ వర్ధంతి పూర్తి చేసుకున్న కామ్రేడ్ రంగవల్లి 65వ జయంతి భువనగిరి పట్టణంలోని పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రల గౌరవ అధ్యక్షురాలు విమలక్క కామ్రేడ్ రంగవల్లి చిత్రపటానికి పూలుచల్లి శ్రద్ధాంజలి ఘటించారు. చదువుల తల్లి త్యాగాల కల్పవల్లి అయినా రంగవల్లి స్మృతిలో ఇలాంటి విజ్ఞాన కేంద్రాలు ప్రజలకు శాస్త్రీయ పరిజ్ఞానం పంచాలని విమలక్క అన్నారు. సామాజిక న్యాయం సాధించడంలో దళిత బహుజన శక్తులు కలిసికట్టుగా పయనించాలని సామాజిక కాలచక్రంలో అణచబడ్డ కులాలన్నీ సజాతీయులు అయినప్పటికీ వారంతా ఒకటి కాదని అందులో ఉన్న వర్గాలకు ఫలితాలు దక్కడానికి జనాభా దామాషా ప్రకారం విద్య ఉద్యోగ రంగాల్లో ఉన్న రిజర్వేషన్లను పంచుకోవడం న్యాయమైనదని విమలక్క అన్నారు. అందుకే మాల మాదిగలు వర్గీకరణను అంగీకరించి మాల మాదిగల మధ్య వైశ్యామ్యాలు మానుకొని అంటరానితనం భూమి పంపిణీ లాంటి ఉమ్మడి అంశాలపై కలిసికట్టుగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని అరుణోదయ రాష్ట్ర కోశాధికారి భాస్కర్ నాయక్ సమన్వయం చేశాడు.దళిత ఐక్యవేదిక కన్వీనర్ బట్టు రామచంద్రయ్య,పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురపంగా శివలింగం,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్,మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవేందర్ మాదిగ,బసవపురం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు దాములూరి కృష్ణవేణి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై కామ్రేడ్ రంగవల్లికి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా డొంకెన బాలరాజు గౌడ్ జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట,డిసెంబర్31(నిజంచెపుతాం) సాధువెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డొంకెన బాలరాజు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పార్టీలకు అతీతంగా గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు వేడుకలకు హాజరయ్యారు. బాలరాజు జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా తయారుచేసిన కేకును కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి,బొకేలు, జ్ఞాపికలు అందజేసే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు డొంకెన గణేష్ గౌడ్,జర్నలిస్టులుమీస వెంకటేశం,కొండం నాగరాజు,పద్మశాలి సంఘం అధ్యక్షుడు బేతి గోపాల్ నేత,బింగి గణేష్ నేత,ఈడేం రామకృష్ణ నేత,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దుబ్బాసి కుమారస్వామి,బింగి శివానంద్ నేత,గుజ్జుక శ్రీనివాస్,జక్కుల కుమార్,ప్రసాద్,గణేష్, కొంగరి నరహరి,హరీష్,వీరేష్,ప్రవీణ్తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, సబ్-కలెక్టర్ పరిశీలన



మిర్యాలగూడ డిసెంబర్ 31 (నిజం న్యూస్ జిల్లా కలెక్టర్, నల్లగొండ గారు మరియు సబ్–కలెక్టర్, మిర్యాలగూడ మిర్యాలగూడ డివిజన్ పరోధిలోని మిర్యాలగూడ మండలం అలగడపలో ఉన్న పీహెచ్‌సీ (ప్రైమరీ హెల్త్ సెంటర్) కేంద్రాన్ని మరియు మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగరులో ఉన్న యుపిహెచ్‌సీ (ఉప ప్రైమరీ హెల్త్ సెంటర్) కేంద్రాన్ని పరిశీలించారు. ఆపై, మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌ను కూడా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, మిర్యాలగూడ గారు, డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ గారు, మున్సిపల్ కమీషనర్, మిర్యాలగూడ గారు మరియు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ గారు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ చూపించండి

## – కలెక్టర్ త్రిపాఠి



మిర్యాలగూడ, డిసెంబర్ 31 (నిజం న్యూస్ విద్యార్థులు పదవ తరగతి పరిక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఆకాంక్షించారు. మంగళవారం మిర్యాలగూడలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె, విద్యార్థుల చదువు పరిస్థితిని సమీక్షించారు. తనిఖీ సందర్భంగా పదవ తరగతి గణితం క్లాస్‌కి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో సామర్థ్య పరీక్ష నిర్వహించారు. లెక్కలను బోర్డుపై వ్రాయించి విద్యార్థుల జవాబులు పరిశీలించారు. విద్యార్థులకు “మీకు ఏ సబ్జెక్టు ఇష్టం? హాస్టల్‌లో ఉండే వారు ఎంతమంది?” వంటి ప్రశ్నలు అడిగి వారి అభిరుచులు, సౌకర్యాలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల వంటగదిని తనిఖీ చేసిన కలెక్టర్, భోజన వసతులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వంటగదిలో బల్లులు, పురుగులు రాకుండా కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీచేశారు. అలాగే, నూతన డైనింగ్ హాల్లో ఫ్యాన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ త్రిపాఠి మాట్లాడుతూ, “విద్యార్థులు కష్టపడి చదివి రానున్న పరిక్షలలో ప్రతిభ చూపాలి. పాఠశాలలో ఎలాంటి ఆసౌకర్యాలు ఉంటే చర్యలు తీసుకుంటాం,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, మండల విద్యాశాఖ అధికారి బాలు తదితరులు పాల్గొన్నారు

# పార్థవదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ప్రభుత్వ విప్



తుర్కపల్లి, డిసెంబర్ 31(నిజం చెపుతాం) : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిఎ బోరెడ్డి సంతోష్ రెడ్డి తండ్రి బోరెడ్డి సంజీవరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బోరేడ్డి వనజ హనుమంత రెడ్డి ,తుర్కపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పని గట్ల సుదర్శన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాల రఘు, సీనియర్ నాయకుడు ఎలగల రాజయ్య, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, బొల్లారం జగదీష్, జర్నలిస్టులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలి



తుర్కపల్లి ,డిసెంబర్ 31(నిజం చెపుతాం) : మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ ,జిల్లా అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ అన్నారు .మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన అమలు తీరును, పాఠశాలలో పాఠ్య తరగతులు, బోధన విధానాన్ని, పాఠశాలలో టాయిలెట్స్ వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి నరసింహ, కారోబార్ స్వామి గౌడ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

## - రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను ఇవ్వాలి
## - జాతీయ ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలి-
## - ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

చౌటుప్పల్,డిసెంబర్ 31(నిజం చెపుతాం):రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని,రేషన్ షాపుల ద్వారా14 రకాల వస్తువులను ఇవ్వాలని,ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని వారం రోజులపాటు సర్వేలు చేసి కలెక్టరుకు మెమోరండం ఇవ్వాలని మహిళలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో కందాల రంగారెడ్డి భవనంలో జిల్లా వర్క్ షాపు అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు బియ్యం,పప్పులు, ఉల్లిగడ్డలు, ఎల్లిగడ్డలు,పండ్లు కూరగాయలు సమస్త వస్తువుల ధరలు పెరగడం వల్ల పేద ప్రజలపై భారాలు పడుతున్నాయని ఆవేదన చెందారు. ధరలు పెరగడం వల్ల 19 నుంచి 45 సంవత్సరాలు ఉన్న మహిళ లు 50 శాతం రక్తహీనత ఎదుర్కొంటున్నారని అన్నారు.పుట్టిన పిల్లలు పోషిక ఆహారం అందక బరువుకు తగ్గ ఎత్తు లేరు ఎత్తుకు తగ్గ బరువు లేరన్నారు.మరోపక్క ఐదు సంవత్సరాల లోపు వయస్సు పిల్లలు దేశవ్యాప్తంగా 2.9 వేల మంది మృత్యువాత పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆకలి సూచిలో చూస్తే 127 దేశాలతో చూస్తే మన దేశము 105వ స్థానంలో 2024 సంవత్సరానికి సంబంధించి విడుదలైన 19వ జిహెచ్ఐ తెలియజేస్తే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు.పొరుగున ఉన్న దేశాలు నేపాల్,శ్రీలంక, మయన్మార్, పాకిస్తాన్,ఆఫ్ఘనిస్తాన్ కంటే మన దేశం వెనుకబడి ఉందని ఆవేదన చెందారు. స్వాతంత్ర భారత దేశంలో ఆకలితో అలమటించే అనాథలు ఉండడానికి వీల్లేదు ఏ ఒక్కరూ ఖాళీ కడుపుతో ఉండకూడదు ఉంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నట్లే కాబట్టి జాతీయ ఆహార భద్రత చట్టాన్ని తప్పనిసరిగా అమలు పరచాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని హెచ్చరించినా కేంద్ర ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్లు ఉందని అన్నారు. వ్యవసాయం,ఆహార భద్రత,పౌష్టికాహార పంపిణీ పై దృష్టి పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా నిత్యవసర వస్తువులపై మహిళల ఆలోచన విధానం ఎట్లా ఉంది అని వారి స్పందన ఎలా ఉందని సంతకాల సేకరణ చేసి వచ్చిన సమస్యలపై కలెక్టర్ కు మెమోరండం ఇస్తామని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 6




గ్యారంటీలను అమలు చేస్తామని ఉచిత బస్సు తప్ప ఏది పూర్తిస్థాయిలో అమలు కావట్లేదు మిగతా గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి,సహాయ కార్యదర్శి మల్లేపల్లి లలిత,జిల్లా కమిటీ సభ్యురాలు అండాలు,భువనగిరి టౌన్ కార్యదర్శి శారద,సోనీ, విజయలక్ష్మి,సువర్ణ, లక్ష్మమ్మ,లలిత తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 31(నిజం చెపుతాం)బొమ్మలరామారం మండల పరిధిలోని పిల్లిగుండ్ల తండా గ్రామానికి చెందిన భువనగిరి మార్కెట్ కమిటి డైరెక్టర్ ధీరవత్ శ్రీనివాస్ గారి మాతృమూర్తి ధీరవత్ లక్ష్మీ గారు అనారోగ్యంతో బాధపడుతూ.. మృతిచెందారు.శ్రీనివాస్ కుటుంబాన్ని మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. అనంతరం బొమ్మలారామారం మండల పరిధిలోని మర్యాల గ్రామంలో దొడ్డి భాను చందర్ అనే యువకుడు గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని లౌకిక విలువల్ని కాపాడండి.. ఐలు ప్యాకేట్ క్యాలెండర్ ఆవిష్కరణ

## - బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరినాథ్ గౌడ్, ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 31(నిజం చెపుతాం)సేవ్ డెమోక్రసీ సేవ్ కాన్స్టెన్సీ లౌకిక విలువలను కాపాడాలనే నినాదంతో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు ముద్రించిన ప్యాకెట్ క్యాలెండర్ ను భువనగిరి బార్ అసోసియేషన్ ముందు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో భువనగిరి భార్ సోసియేషన్ అధ్యక్షులు, బబ్బూరి హరినాథ్,ఆల్ ఇండియా లాయర్స్ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...రాజ్యాంగం కానిస్టిట్యూషన్ రెండు ప్రమాదంలో పడ్డాయని రాజ్యాంగాన్ని




ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉన్నదని ముఖ్యంగా న్యాయవాదులు ప్రధాన భూమిక పోషించాలని వారు అన్నారు న్యాయవాదులు రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి, 2019 తర్వాత తెలంగాణ బార్ కౌన్సిల్ లోఎన్రోల్ చేసుకున్న అడ్వకేట్ అందరికీ హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని జూనియర్ న్యాయవాదులకు 5000 స్కాలర్షిప్ ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో,కల్లూరి రవీందర్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి నక్కల మల్లేశం వారల నర్సిరెడ్డి,బొబ్బల కేశవరెడ్డి,నిసంగి విద్యాసాగర్,పాశం శ్రీధర్ ఐలు జిల్లా సహాయ కార్యదర్శి బోల్లెపెల్లి కుమార్,సీసా శ్రీనివాస్,చింతల రాజశేఖర్ రెడ్డి,బొడ్డు కిషన్,ఎండి.నిహాల్ గడీల నవీన్ కుమార్, రవికుమార్,పిడుగు ఐలయ్య చింతల రాజు ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డి ఐరేని కృష్ణ,మహేష్ సురేష్,కే.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ నిర్మాణానికి బొమ్మగాని ధర్మబిక్షం సేవలు వెలకట్టలేనివి



## - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్

చౌటుప్పల్,డిసెంబర్ 31(నిజం చెపుతాం):భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)100 వసంతాల సందర్భంగా నల్లగొండలో జరిగే బహిరంగ సభకు బయలుదేరే ముందు చౌటుప్పల్ పట్టణంలోని బొమ్మగాని ధర్మ బిక్షం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక విరోచిత పోరాటాలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నైజాం నిరంకుశ పాలనకు చరమ గీతం పాడడంలో ధర్మబిక్షం అనేక త్యాగాలు చేసారని అన్నారు.నల్లగొండ జిల్లాలో పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారికి ఇంటి జాగాలు,సాగు భూములు పంపిణీ చేశారని,మూడుసార్లు ఎమ్మెల్యేగా,రెండుసార్లు ఎంపీగా చట్టసభల్లో ప్రజల సమస్యలపై గలమెత్తుతూ,ప్రజలకు అవసరమైన విషయాల్లో ప్రభుత్వాలకు అర్థవంతంగా సూచనలు చేసేవారని అన్నారు. సిపిఐ పార్టీ నిర్మాణంలో గ్రామ గ్రామాన పార్టీ శాఖలని ఏర్పాటు చేసి పోరాటాలు నిర్వహించారని అన్నారు,గీత పనివారల సంఘం ఏర్పాటు చేసి వారి హక్కులకై దేశ వ్యాప్తంగా విశ్రుత ఉద్యమాలు నిర్వహించారన్నారు. ధర్మబిక్షం స్ఫూర్తితో సిపిఐ పార్టీ ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేవిఎల్,గీత పనివారల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం,సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,పగిల్లమోహన్ రెడ్డి,ఉడుత రామలింగం, కొండూరు వెంకటేష్, రొండి నరసింహ,బద్దుల సుధాకర్,టంగుటూరి రాములు,నీళ్ల బిక్షపతి,బోయ మంకులు,ఎస్ఏ రహమాన్,కాకి పాండు, గంగనబోయిన నరసింహ,మహేశ్వరం యాదయ్య,ఎస్.అశోక, ఉడత రాజు,రేగోటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవీ విరమణ పొందిన స్కూల్ అసిస్టెంట్ కే.గీతాంజలి

## - విద్యార్థినీ విద్యార్థులకు క్రీడల దుస్తులను అందజేసిన ఉపాధ్యాయురాలు

చౌటుప్పల్,డిసెంబర్ 31(నిజం చెపుతాం): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పనిచేయుచున్న కె.గీతాంజలి మంగళవారం పదవీ విరమణ పొందినారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు రూ: 7200/- రూపాయల విలువ కలిగిన క్రీడా దుస్తులు బహుకరించారు.ఈ సందర్భముగా




పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శివకుమార్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్న గీతాంజలి మేడం విద్యార్థులలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచడానికి వారికి క్రీడా దుస్తులు బహుకరించడం అభినందనీయమని తెలిపినారు.గీతాంజలి మేడంవారి భర్త అశోక్ రెడ్డి మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ యెన్.శోభ విద్యార్థులతో పిరమిడ్ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

ఈ క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ.(మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్)

నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 31 కాంగ్రెస్ పార్టీ గడిచిన సంవత్సరం సమయంలో... తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ఘాటుగా విమర్శించారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన, విలేకరుల సమావేశంలో.. కోరుకంటి చందర్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో , కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, మహిళలకు 2,500. వృద్ధులకు 4,000 పెన్షన్, రైతు భరోసా, రైతుబంధు, విద్యార్థులకు స్కూటీలు, తదితర హామీలు నెరవేర్చలేదని, ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తారని,డిమాండ్ చేశారు.గత మా టిఆర్ఎస్ ఐదేళ్ల పాలనలో.. గోదావరిఖనిలో మెడికల్ కళాశాల మరియు నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయించామని, వాటి పనులు త్వరగా.. పూర్తి చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. ఇవే కాక రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బాధ




అంజలి, కలవచర్ల కృష్ణవేణి, జనగామ కవిత, సరోజిని, కుమ్మరి శ్రీనివాస్, గాదం విజయ, వీరితో పాటు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి

## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31,( నిజం న్యూస్).మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, బయ్యారం,గార్ల,డోర్నకల్, మండలంలోని పలు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల నిర్వహించాలని అన్నారు, ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు.ధాన్యానికి సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మ్యాచర్ ఏ విధంగా ఉంది అని చెక్ చేశారు. సెంటర్కు



కేటాయించిన రైస్ మిల్లులకు ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు వేగవంతంగా త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగే లా చూడాలని, కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియనుకలెక్టర్పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ లో సాఫ్ట్ గ రానిస్తున్న కెప్టెన్ గొప్ప సంతోష్ రెడ్డి టీం




తుర్కపల్లి, డిసెంబర్ 31(నిజం చెపుతాం) : సాఫ్ట్ బాల్ లో సాఫ్ట్ గా రాణిస్తున్న కెప్టెన్ గొప్ప సంతోష్ రెడ్డి టీం జయ శంకర్ భూపాల్ పల్లి జరిగిన మ్యాచ్ లో ఘన విజయం సాధించారు.యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన గొప్ప సంతోష్ రెడ్డి కెప్టెన్ గ బాధ్యతలు నిర్వహిస్తు తనదయినా శైలిలో టీం ముందుకు నడిపిస్తున్న మంచి విజయాలు సాధిస్తున్నారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ సాఫ్టబాల్ క్రీడాకారులు 28,29,30,31 నా మెదక్ లో జరిగిన సిఎం కప్ 2024 లో, జయశంకర్ భూపాల్ పల్లి తో జరిగిన మ్యాచ్ లో ఘన విజయం సాధించాము అని భవిషత్తులో ఇంకా మంచి విజయాలు సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో టీం సభ్యులు ఎద్దు తరుణ్, దండ్లా అజయ్,నరేంగాల తరుణ్, మహేందర్ మరియు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# బిట్స్ లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 31: భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ముందస్తుగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. దీనిలో భాగంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు వంటివి విద్యార్థులకు నిర్వహించారు. 2025 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ విద్యార్థులందరూ ఆటపాటలతో అలరించారు. స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని, విద్యార్థులందరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానికి అనుగుణంగా ప్రయాణం చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులందరూ తరగతుల వారీగా కేక్ కట్ చేస్తూ నూతన సంవత్సరానికి ఉపాధ్యాయుల సమక్షంలో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,




ఉపాధ్యాయులు, గౌరవ తల్లిదండ్రులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖనిలో... పట్టపగలే యువకుడి పై హత్యయత్నం?

నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 31. పెద్దపల్లి జిల్లా: రామగుండం డివిజన్ లోని,గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ స్టేడియంలో.. పట్టపగలే ఓ యువ కుడిపై ఇద్దరు గుర్తుతెలి యని వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి, తెలిపిన వివరాల ప్రకారం..స్థానిక వినోభా నగర్ కు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తిపై పాత కక్షల నేపథ్యంలో గుర్తు



తెలియని వ్యక్తులు మాట్లాడుకుందా మని,పిలిచి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో విచక్షణ రహితంగా దాడి చేశారు. శ్రీనివాస్ కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పోలీ సులు,కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సంఘటనకు సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# ములుగు జిల్లా కేంద్రం నుండి ప్రతి పది నిమిషాలకు బస్సు

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్31 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు బస్టాండ్ నుండి ప్రతి పది నిమిషాలకు ఒక పల్లె వెలుగు బస్సు హన్మకొండ కు కలదు అలాగే ఎక్స్ప్రెస్ బస్సు ప్రతి అర్ధగంటకు హనుమకొండకు ఒక బస్సు కలదు.అలాగే ములుగు నుండి హైదరాబాదుకు ఉదయం :10:40,11:50,12-30 రాత్రి9:45,,10:35,10:45,10:50,11:45అలాగే ములుగు నుండి పస్రా ద్వారా ఏటూరునాగారం కి ప్రతి అర్ధగంటకు ఒక బస్సు కలదు.ములుగు కేంద్రం నుండి నర్సంపేట కు ప్రతి గంటకు ఒక పల్లె వెలుగు బస్సు కలదు .ములుగు నుండి పరకాల వైపుకు ప్రతి గంటకు ఒక పల్లెవెలుగు బస్సు కలదు .

# తల్పునూర్ గ్రామంలో నిరుపయోగంగా త్రాగునీటి బోరు మోటర్లు



రేవల్లి మండల రిపోర్టర్ 31 (నిజం చెపుతాం) రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ గ్రామ అధ్యక్షులు కే నరసింహ మాట్లాడుతూ గత సంవత్సరం క్రితం గ్రామంలో త్రాగునీరు అవసరం కొరకు ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో రెండు బోర్లు వేయించడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి దాకా ఆ బోరు నీరు ప్రజలకు ఒక్కరోజు అయినా ఉపయోగపడిన రోజు లేదు. ఆ బోరు నీటిని గ్రామ ప్రజలు వాడుకునేందుకు వీలుగా నీటి సరపరా చేయాలని, ఎస్ సి కాలని లో రెండు బోర్లు ఒక మిని వాటర్ ట్యాంక్ ఉన్నపటికి ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, ఇప్పటికయినా అధికారులు స్పందించి బోర్లు వినియోగం లోకి తేవాలని ధర్మ సమాజ్ పార్టీ గ్రామ అధ్యక్షులు కె నర్సింహా, జి కుర్మయ్య, జి ఎల్లస్వామి కే ఎల్లస్వామి డిమాండ్ చేశారు.

# మాతృత్వం గొప్ప వరం అందుకు దత్తత ఓ మార్గం జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్31 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: మంగళవారం జిల్లా కేంద్రం లోని బాల రక్షా భావన లో దత్తత పై దత్తత కొరకు దరఖస్తు చేసుకున్న తల్లితండ్రులకు అవగాన మరియు సాంకేతిక సహకార కార్యక్రమం జరిగినది. పరిరక్షణ అధికారి ఎన్ హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృత్వం గొప్ప వరం అని అందుకు దత్తత ఓ మార్గం అన్నారు. తల్లితండులు పోషించలేక లేదా కొన్ని భాధాకరమైన సందర్భాలలో పసి పిల్లలను విడిచి పెట్టి వెళుతుంటారని, అలాంటి చిన్నారులను చేరదీసి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ ఆధ్వర్యం లో సంరక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ చిన్నారులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వానికి పెద్ద భారం కాదాని, కానీ తల్లి ప్రేమను, తండ్రి ఆప్యాయతలను ఆ పిల్లల హక్కు కాబట్టి వారికి అవి చూడడం కొరకు ప్రభుత్వం పారదర్శకమైన పద్దతిలో ఆన్ లైన్ విధానం లో దత్తత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, తద్వారా ఎలాంటి




అపోహాలకు తావులేకుండా చట్టబద్దమైన విధానం లో పిల్లలు ప్రభుత్వం నుండి దత్తతకు ఇవ్వబడుతారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చట్టబద్దమైన దత్తతను చేసుకోని వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. అనంతరం పరిరక్షణాధికారి ఎన్ హరికృష మాట్లాడుతూ దత్తత మార్గదర్శకాలను ఈ కార్యక్రమం లో పాల్గొన్న దత్తతకోరు తల్లితండ్రులకు వివరించారు. ముఖ్యంగా దత్తత రకాలు, దత్తతకు అర్హత, దత్తత ఇచ్చే క్రమంలో అనుసరించు విధానాలు, దత్తత సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలు, దత్తత అనంతరం పిల్లల పోషణ, సంరక్షణ మరియు వారితో వ్యవహరించవలసిన విధానం గురించి వివరించారు. ముఖ్యంగా రక్త సంబంధీకుల మధ్య జరిగే దత్తతని కూడా ఆన్ లైన్ లో కారా పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని లేదా అది కూడా చట్టబద్ధం కానీ దత్తత క్రిందకే వస్తుందని తెలిపారు. ఆనంతరం సందేహాలను నివృత్తి చేశారు. చివరగా ఆన్ లైన్ లో వారి సీనియారిటీ ని స్థితిని తెలిపారు. ఈ కార్యక్రమం లో పరిరక్షణ అధికారి పి. కృష్ణవేణి, ఎలసిపివో డి. సంజీవ, సి హెచ్ ఎల్ కౌన్సిలర్ ఎమ్ రజిని,మహిళ సాధికారత కేంద్రం సిబ్బంది ఎన్. స్వప్న, డిసిపియు సిబ్బంది సదయ్య, రాజు, దత్తత కోరు తల్లితండ్రులు మరియు దత్తత తీసుకున్న తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ షేమిమ్ అక్తర్ కు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని వినతి

### - కోళ్ల శివ మాదిగ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 31 (నిజం చెపుతాం)స్సీ వర్గీకరణ మీద నియమించిన జస్టిస్ షేమిమ్ అఖ్తర్ కమిషన్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దళితుల మీద సమగ్ర నివేదిక సమర్పణ.ఎస్సీ జనాభాలో మెజారిటిగా ఉన్న మాదిగలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాలలో తీవ్ర అన్యాయం.2024 ఆగస్టు 1 న గౌరవ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి తక్షణమే రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వర్గీకరణ అమలు జరిగే వరకు తెలంగాణలో ఉద్యోగాల భర్తీ నిలుపుదల చేయాలి.కోళ్ళ శివ మాదిగ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్

# అక్రమ స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక నిఘా

### - గర్భస్థలింగ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు.
### జిల్లా వైద్యాధికారి డాక్టర్, జి. మురళీధర్.

మహబూబా బాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31 నిజం న్యూస్).మంగళవారం కలెక్టరేట్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి పిసి అండ్ పీఎన్ డిటి కమిటీ సమావేశం జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి. మురళీధర్ అధ్యక్షతన సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ,జిల్లాలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ , ఇమేజింగ్ సెంటర్లు, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కమిటీ సభ్యుల పరిశీలన తనిఖీ అనంతరం మంజూరు చేయాలని, ఆయా సెంటర్లలో అర్హతకలిగినరేడియాలజిస్టులను లేడీ అటెండెరు, విశ్రాంతి ప్రదేశం, టాయిలెట్స్ , త్రాగునీరు తదితర సౌకర్యాలు, ప్రభుత్వం సూచించిన చెక్ లిస్ట్ ప్రకారం ఉన్న తర్వాతనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని, జిల్లాలో అవసరం లేకున్నా స్కానింగ్లు చేస్తే



వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. పట్టణంలో ఉన్న (34) స్కానింగ్ సెంటర్లు ను కమిటీ సభ్యులు తరచుగా తనిఖీ నిర్వహిస్తూ ఓపి నమోదు వివరాలను, తనిఖీ చేయాలని, స్కానింగ్ కు సంబంధించిన సేవల కోసం వచ్చిన వారి వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ మధ్యన నేషనల్ ఇన్స్పెక్షన్ మానిటరింగ్ కమిటీ జిల్లాలో పర్యటించి వారు చేసిన సూచనల పైన కూడా చర్చించడం జరిగింది.జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, ఏజెన్సీలు, అన్ని మండలాల్లో ప్రజలకు అవగాహన కలిగే విధంగా, కళాజాతుల ద్వారా, పెయింటింగ్స్, వాల్ పోస్టర్స్, లతో ప్రచారంనిర్వహించాలని, అంగన్వాడి, ఆశా కార్యకర్తల క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే విధంగా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, వైద్య ఆరోగ్య, పోలీస్, రెవెన్యూ, శాఖలు స్కానింగ్ సెంటర్లో, నిర్వహణ పై నిఘా పెట్టి సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, కమిటీ సభ్యులు పీడియాట్రిషన్ డాక్టర్ జగదీశ్వర్, గైనకాలజిస్ట్ డాక్టర్ చైతన్య స్రవంతి, సిడబ్ల్యు సి చైర్పర్సన్ డాక్టర్ నాగవాణి, గవర్నమెంట్ ప్లీడరు నగేష్ కుమార్, సిడిపిఒ శిరీష, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకుడు కెవి రాజు, అరుణ్ కుమార్, మనోహర్ , పాల్గొన్నారు.

# జస్టిస్ షామీమ్ అక్తర్ కు వినతి

### - గంధం నాగరాజ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 31 (నిజం చెపుతాం)నేడు ఎస్సి కులాల వర్గీకరణ పై అధ్యయనం కోసం, విచారణ కమిషన్ తరపున, తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షామీర్ అక్తర్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. నా పేరు గంధం నాగరాజు 21 వ వార్డు దళితవాడ వనపర్తి పట్టణం వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ జేమ్స్ కమిటీ మెంబర్గా పనిచేస్తున్నాను షెడ్యూల్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణ ఆత్మక అధ్యయనం కోసం ఉమ్మడి మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణపేట, జిల్లా పరిధిలో బహిరంగ విచారణకు విచ్చేయుచున్న తమరికి మనవి. తేదీ 31.12.2024. రోజున షెడ్యూల్డ్ కులాల్లో 59 కులాలు ఉన్నవి. అందరికీ న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలి. అప్పుడే క్రింది కులాలకు న్యాయం జరుగుతుంది. ఎన్నో సంవత్సరాల నుండి ఈ పోరాటం జరుగుతుంది అనేకమంది చనిపోయారు. తమరు మా మాదిగల ఉపకులాలపై దయవుంచి భారతదేశం మొత్తంగా ఎస్సీ వర్గీకరణ జరపాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, మాదిగల ఉపకులాల ప్రజల తరపున కోరుతున్నాము.

# వాసవి వనిత క్లబ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో నేత్రదానం

### - ప్రభుత్వ ఏరియా హాస్పటల్లో అప్పయ్య నేత్రాలను సేకరించి డైమండ్ నేత్రనిధి

నేరేడుచెర్ల డిసెంబర్ 31 నిజం చెపుతాం న్యూస్: వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ %జఅ ఎిఎ్ర్రట% విజయ భాస్కర్ రావు తో నేత్రదానం చేశారు. నేరేడుచర్ల మండలం వీరవెల్లి చిన్న అప్పయ్య అనారోగ్యంతో మరణించడంతో అప్పయ్య కుటుంబ సభ్యుల అంగీకారంతో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పటల్లో అప్పయ్య నేత్రాలను సేకరించి డైమండ్ నేత్రనిధికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి లక్ష్మీనరసింహారావు సెక్రటరీ జూలూరు అశోక్ ట్రెజరీ




తాళ్లూరి శ్రీనివాస్ జెడ్ సి కొత్త లక్ష్మణ్ వీరవెల్లి శ్రీలత కోటేశ్వరరావు నటరాజ్ తదితరులు పాల్గొన్నారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలి

### - ఎస్ఐ ముత్తయ్య




హుజూర్ నగర్ డిసెంబర్ 31 నిజం చెపుతాం న్యూస్ న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో ఆహ్లాదకరంగా నిర్వహించు కోవాలని హుజూర్ నగర్ మండల ప్రజలను స్థానిక ఎస్సై ముత్తయ్య కోరారు. ఈ ఏడాదికి ఘనంగా ముగింపు పలుకుతూ కొత్త ఏడాదిని స్వాగతిస్తూ నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమవుతున్న ప్రజలకు హుజూర్ నగర్ ఎస్ఐ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ రోజు రాత్రి 8 గంటల నుండి రేపు ఉదయం 7 గంటల వరకు పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని పోలీస్ సిబ్బందితో కలసి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్రోలింగ్ నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా మద్యం సేవించి వాహనాలు నడిపినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ అతి వేగంగా హెల్మెట్ లేకుండా అజాగ్రత్తగా వెహికల్స్ నడపరాదని రోడ్లపై కేక్ కటింగ్ చేయడం, డిజేలు పెట్టి డ్యాన్సులు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# డీజే ఆఫ్ కరీంనగర్ మహాసభను విజయవంతం చేయాలి

### - డీజే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్

తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 31 నిజం చెపుతాండెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే కరీంనగర్ మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లోజనవరి 10 వ తేదీన కరీంనగర్ జిల్లా కేంద్రంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జర్నలిస్టుల రాష్ట్ర మహాసభ పోస్టర్ ను తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, ఎస్సై కాంత్ కుమార్ చేతుల మీదుగా మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొండగడుపు ఎల్లయ్య మండల అధ్యక్షులు గుండ గాని రాము కోశాధికారి ఇరుగు సైదులు




కార్యవర్గ సభ్యులు షేక్ దస్తగిరి , రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ దీన్నే గ్రామ వాసురాలు నందమూరి సబితా రాణికి డాక్టరేట్ ...





నెరేడుచెర్ల డిసెంబర్ 31 నిజం చెపుతాం న్యూస్:ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రస్తుతం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామానికి చెందిన నందమూరి బాబురావు కూతురు నందమూరి సబితా రాణికి కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం వారు గ్రంధాలయ శాస్త్రంలో డాక్టరేట్ ప్రకటించారు.ఆమె "రిసోర్స్ షేరింగ్ అండ్ నెటవర్కింగ్ అఫ్ ఇంజనీరింగ్ కాలేజీ లైబ్రరీస్ ఇన్ హైదరాబాద్ రీజియన్ ఆఫిలియేటెడ్ టూ జెయన్టియు" అనే అంశంపై డా. అవినేని కిషోర్ పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ అంశంపై ఆమె అనేక జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని తన పరిశోధనా పత్రాలను సమర్పించారు. సబితారాణి కి లైబ్రేరియన్‌గా 23 సంవత్సరాల అనుభవం ఉంది. ఆమె గ్రంథాలయాల ఆధునీకరణ మరియు సమాచార సేవల అభివృద్ధి కోసం చేసిన కృషి ప్రసంశనీయం.ఈ సందర్భంగా సబితా రాణికి యూనివర్సిటీలో పలువురు అధ్యాపకులు, స్నేహితులు తోపాటు పెంచికల్ దిన్నె గ్రామ పంచాయతీ యువతరం మరియు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు .

# సుప్రభాత సేవ ఆరాధన మంజలి ఉత్సవ కార్యక్రమం




హుజూర్ నగర్ డిసెంబర్ 31 నిజం చెపుతాం న్యూస్నుర్మాసం 16వ రోజు సుప్రభాత సేవ, ఆరాధన మంజలి ఉత్సవం లో బాగంగా శ్రీగోధా అమ్మవరి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకములు తదుపరి సేవకలం, 16వ పాసుర పఠనం తాత్పర్య అర్థము తదుపరి భక్తులు స్వయముగా పాల్గొను ఈరోజు ఉదయం 9 గంటలకు క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, గంధ సి%శీ%ధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర వడమాలప్రసాద నివేదనలతో పూలదండ, అలంకరణ, సహిత పూజా కార్యక్రమము, ధనుర్మాసం 3వ మంగళవారం సందర్భంగా నిర్వహించడం జరిగినది, అనంతరం ఆరగింపు మంగళా శాసనము. తీర్థ ప్రసాదా వినియోగం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత. వేముల నరసింహారావు. కోల కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారాచార్యులు. మరియు కర్నాటి శ్రీనివాసరావు ధర్మపత్ని పద్మావతి దంపతులు, జూలకంటి ఉపేందర్ రావ్. సురభి సైదులు. ముదుంబై లక్ష్మి. మంగమ్మ. నాగమణి సక్కుబాయమ్మ. సంధ్య రాణి. మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు

# షాద్ నగర్ నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరి చేయండి- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### - ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డిని కోరిన ఎమ్మెల్యే..

షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 31 షాద్ నగర్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డిని కోరారు. పక్క నియోజకవర్గాలైన పరిగి జడ్చర్ల తో పాటు షాద్ నగర్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కాలేజీ లేనందున నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న షాద్ నగర్ లో మైక్రోసాఫ్ట్,పిఎన్జి లాంటి పెద్ద సంస్థలు తమ కార్యాలయాలు స్థాపించి ఐటీ రంగాన్ని షాద్ నగర్ కు విస్తరించిన నేపథ్యంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే చాలామంది విద్యార్థులు విద్యను అభ్యసించి పెద్ద



కంపెనీలలో సులువుగా కొలువులు సాధించే అవకాశం ఉంది. కాబట్టి ఇంజనీరింగ్ కళాశాలలో మంజూరీ కై సహకరించగలరని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థనను స్వీకరించిన చైర్మన్ షాద్ నగర్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కళాశాల కోసం కమిటీని వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మా భూమికి అడ్డొస్తున్నారు అంటు ఆవేదన



మాడ్గుల డిసెంబర్ 31 (నిజం చెపుతాం): మాడ్గుల మండలం నల్లచెరువు గ్రామం ఇర్విన్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 99 లోని ఆరు ఎకరాల తమ పట్టా భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకోవడానికి యత్నిస్తున్నారు అంటు అదే గ్రామానికి చెందిన రైతులు రెడ్డి వెంకటమ్మ,రెడ్డి రామ్ రెడ్డి,రెడ్డి వెంకట్ రెడ్డి,రెడ్డి అంతి రెడ్డి, రెడ్డి దశరథ్ రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతు గత కొన్ని సంవత్సరాల క్రితం ఇర్విన్ గ్రామానికి చెందిన వెంకట నరసింహ్మా రెడ్డి వద్ద ఆరు ఎకరాల భూమిని కొనుగోలు చేసి నాటినుండి భూమిని సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు.ఈ భూమిపై కొత్త పాసు పుస్తకములతో పాటు పాత బుక్కులు,రికార్డులలో తామే ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన కొందరు తమ భూమిని చదును చేస్తుండగా అడ్డుకుంటు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.


# ఏకసభ్య కమీషనర్ కు వినతి పత్రం అందజేసిన



## - మిత అయ్యళ్వార్ సంఘం జిల్లా నాయకులు.

భద్రాచలం డిసెంబర్ 31 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై ఒక సవివర అధ్యాయాన్ని నిర్వహించడం కోసం విచా రణ కమిషన్ నివేదికను చేపట్టింది.కుల గణన వర్గీకరణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని షెడ్యూల్డ్ మిత అయ్యళ్వార్ ఎస్సీ (48) కులానికి చెందిన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బూరుగుల రామకృష్ణ భవన్ లో ఏకసభ్య కమిషనర్ డాక్టర్ జస్టిస్ షమీస్ అక్తర్ (తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ జడ్జి ఎంక్వైరీ కమిషన్) ని కలసి కుల వర్గీక రణలో మిత అయ్యళ్వార్ ఎస్సీ కులానికి చెందాల్సిన రిజర్వేషన్ లను, కులానికి తగిన గుర్తింపు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు తుమ్మ కొమ్మ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శులు మేకల మోహన్ రావు యర్నం శ్రీనివాసరావులు కోశాధికారి తాళ్లూరి రామ దాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మా కుల జనాభా సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ అన్ని జిల్లాలో మా కులం అభివృద్ధి చెందక పేదరికం లోనే ఉన్నాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో మిత అయ్యళ్వార్ ఎస్సీ కుల సంఖ్య ఉందని గ్రామాల వారిగా అతి తక్కువ కుటుంబాలు మాత్రమే ఉంటా యన్నాయని మా కులవృత్తి పౌరోహిత్యం,అర్చకత్వం, ఆయుర్వేదిక వైద్యం, హరికథలు, బుర్రకథలు చెబుతూ జీవనో పాది పొందుతామన్నామని తెలిపారు. మా కులస్తులు నిత్యము నుదుటన త్రినా మం ధరించి శ్రీ మహా విష్ణువును పూజిస్తూ గ్రామాలలో సనాతన హిందూ ధర్మ ప్రచా రం చేయడం మాల కులస్తులకు కుల గురువులుగా వ్యవహరిస్తూ వాళ్లకు పంచాంగ శ్రవణం చేయడం, వివాహాలు దశది నకర్మలు జరిపించి వాళ్ళు ఇచ్చిన సంభా వనతో కుటుంబాలు పోషించుకుని వాళ్ళ మన్నామని తెలిపారు.మా పూర్వీకుల కాలం నాటి నుండి నేటి వరకు పౌరో హిత్యం చేస్తూ నేటికీ ఎన్ని కుటుంబాలు అభివృద్ధికి నోచుకోక వెనుకబడే ఉన్నా మన్నారు. మేము నేటికీ విద్యా,ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వెనుక బడే ఉన్నామన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న మాకు మిత అయ్య ళ్వార్ ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని కోరారు. గతంలో జరిగిన రిజర్వేషన్ లో మిత అయ్యళ్వార్ ఎస్సీ (48) కులానికి ఒక శాతం రిజర్వేషన్ కల్పించారని ఇప్పుడు జరుగుతున్న కుల వర్గీకరణలో ఐదు శాతం రిజర్వేషన్ పెంచాలని ఏకసభ్య ఎంక్వైరీ కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో గుర్రం వెంకటదాసు, పొత్తూరి శ్రీనివాసరావు, తోకల శంకర్, తాళ్లూరి శివ,జెట్టి దినేష్, ఖమ్మం జిల్లా తరపు నుండి గోవర్ధనగిరి దశరథ, గుజ్జు శ్రీకాంత్,సూర్యాపేట జిల్లా నుండి కామళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల సమ్మెకి ప్రభుత్వమే బాధ్యత వహించాలి



భద్రాచలం డిసెంబర్ 31 )నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జనవరి 1 నుండి సమ్మె లోకి వెళ్తున్నట్లు అధికారులకు సమ్మె నోటీస్ అందజేతజీసిసి,సివిల్ సప్లై హమాలీలె వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 1 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు జీసిసి జిల్లా మేనేజర్ సమ్మయ్య,భద్రాచలం మేనేజర్ జయరాజ్ కి జీసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ,సి.ఐ.టి.యు ఆద్వర్యం లో భద్రాచలం లో సమ్మె నోటీసు అందించారు.ఈ సందర్భంగా సి.ఐ.టి.యు.జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ మాట్లాడుతూ 2024 జనవరి 1 నుండి కొత్త రేట్లు అమలులో రావాల్సినదానికి జరగాల్సిన ఒప్పందం చాలా ఆలస్యంగా పది నెలల తర్వాత గత అక్టోబర్ నెల లో జరిగిందని అన్నారు.సివిల్ సప్లై, జీసిసి ఉన్నతాధికారుల సమక్షం లో రేట్ల ఒప్పందం, బోనస్ ఒప్పందం,స్వీట్ బాక్స్ ల ఒప్పందం,క్లాత్ స్టిచ్చింగ్ ఒప్పందం యనియన్.నాయకత్వానకి,ఉన్నతాధికారులకు చర్చలు జరిగి ఒప్పందాలు జరిగాయని,ఈ ఒప్పందాల అమలులో గత 10 నెలల కాలంగా రావాల్సిన వాటన్నింటినీ ఏరియర్స్ రూపం లో ఇస్తామని కూడా అంగీకరించారని అన్నారు.స్వయాన ప్రభుత్వమే చేసిన ఒప్పందాన్ని ప్రభుత్వమే ఉల్లంగించడంఏమిటని ప్రశ్నించారు.ఈ ఒప్పందం అమలు కోసం గత మూడు నెలలుగా ప్రభుత్వానికి రాయబారాలు చేసినా,దశల వారీగా ఆందోళనలు చేసినా ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు.ఈ నేపథ్యం లో అనివార్య మై పరిస్థితుల్లో నిరవధిక సమ్మె లోకి కొత్త సంవత్సరం జనవరి మొదటితేదినుండేవెళ్తున్నామని,సమ్మె కి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.హమాలీ కార్మికుల సమ్మె కి అన్న వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో జీసిసి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుసుబ్రమణ్యం,సీఐటీయూ నాయకులు గడ్డం స్వామి,బండారు శరత్ బాబు,హమాలీ యూనియన్ నాయకులుప్రసాద్,ఉప్పలయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు

## - నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



భద్రాచలం డిసెంబర్ 31 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాద్, ఖమ్మం, భద్రాచలం, మణుగూరు తదితర ప్రాంతాలలో సఖీ జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సరసంబరాలుజరుపుకోవడంజరిగిందిఆచారసంప్రదాయాలకు ప్రతీక నూతన సంవత్సరం. దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో సిరి సంపదలతో తులతూగాలని సఖీ జాతీయ మహిళా మండలి తరపున కోరుకుంటున్నాం భారతదేశంలోని ప్రజలు పాడిపంటలతో రైతాంగం వ్యవసాయ కూలీలు సంతోషంగా ఉండాలని, వివిధ డిపార్ట్మెంట్లలో ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారు ప్రైవేటు ఉద్యోగాలు చేసేవారు తమ బాధ్యతలలో సంతోషాలతో నిండిఉండాలని,వికలాంగులు ,వితంతువులు,అవ్వ తాతలు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, అందరూ దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించాలని సఖీ జాతీయ మహిళా మండలి తరపున కోరుకుంటున్నట్లు ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# మండల పార్టీ సమన్వయ సమావేశాలకు శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే తెల్లం





భద్రాచలం డిసెంబర్ 31 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వెంకటాపురంమండలంనూతన సంవత్సర శు భాకాంక్షలు%ళి2025ఠి% మరియు ఆత్మీయ కలయికలో భాగంగా వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో మండలంలోనిఅన్నీపంచాయితీలు, గ్రామాల నాయకులు,కార్యకర్తలు, అభిమానుల ఆత్మీయ సమావేశం మరియు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన మండల పార్టీ ఆత్మీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ శాసనసభ్యులు.ప్రజాసేవకులు తెల్లం వెంకటరావు,ఈ సందర్భమాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణంపట్ల మౌనం పాటించి ఘననివాళు లు అర్పించిన మండల పార్టీ యంత్రాంగంఈకార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన కోరికలే మన దుఃఖాలకు మూల కారణం

– గౌతమ బుద్ధుడు చెప్పిన మాటలు అక్షర సత్యాలు డిసెంబర్ 31 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి మనిషి నిజ జీవితంలో జరిగే పరిణామక్రమం సదా వారి కర్మల నుండి ఫలితాలు అనుభవించాల్సి ఉంటుంది తల్లి గర్భము నుంచిధనము తేడెవ్వడువెళ్ళిపోయెడినాడుధనము వెంటరాదుతక్కు కోరికలతో తృప్తిగా జీవించడం అదృష్టం! కుటుంబంలో మీతండ్రి జీవితం కంటే మీ జీవితం మెరుగ్గా ఉంటే,మీరు అదృష్ట వంతులేకొంతమంది కోట్లు సంపాదిస్తారు వారిలో కొందరు పూర్తిగా దివాళా తీస్తారు మరి అలా దివాళా తీసిన వారు,మీకు కనిపించరా?మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ళ వేల కోట్లు సంపాదించారు కానీ వారికి పూర్తి అంగవైకల్యం ఉండి వీల్ ఛైర్ కు మాత్రమే పరిమితమైన కొడుకు ఉండేవాడు అతను దాదాపు 25 సంవత్సరాలపాటు అలాగే జీవించి ఇటీవలే మరణించాడు మరి వారికి వచ్చిన ఈ దురదృష్టం ఎందరికి తెలుసు?అలాగే మాగుంట సుబ్బరామిరెడ్డి వేలకోట్లు సంపాదించారు వారికి మానసిక వికలాంగుడైన కొడుకు ఉండేవాడు అతనికి అంగరంగ వైభవంగా పెళ్ళి చేశాడు కానీ అది కూడా ఫలించలేదు
రేమండ్స్అధినేత విశ్వపతి సింఘానియా తన స్వశక్తితో రేమండ్సు కంపెనీని బాగా అభివృద్ధి చేశాడు వేలకోట్ల ఆస్తులను తన పుత్ర రత్నానికి బహుమతిగా ఇచ్చాడు ఇంత చేస్తే ఆ పుత్రుడే వారిని తమ ఇంటి నుంచి బయటకు గెంటేశాడంటే,ఎంత హృదయ విదారకంగా ఉంటుంది?మరి తమిళనాడు ముఖ్యమంత్రిగా ఒక వెలుగు వెలిగిన జయలలిత కొన్ని వందల కోట్లు సంపాదించారు మరి ఎవరి పాలయినాయి?ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో మంది ఉన్నారుమనము ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదు మనం ధర్మమార్గంలో జీవిస్తూ ఉండటం ముఖ్యం మన పిల్లలకు మరియు ఇతర కుటుంబ సభ్యులకు మనము మంచి సంస్కారం అందించాలి ఇలా ఉంటూ మన శక్తి మేరకు సంపాదిస్తూ వచ్చిన డబ్బును,ఆస్తులను ఒక”ధర్మకర్త”వలె ఖర్చు పెట్టాలి అప్పుడే ఆ డబ్బు సుఖమును,తృప్తిని ఇస్తుంది ఇలా తృప్తి,సుఖము ఉంటే అన్నీ ఉన్నట్లే ఎంత సంపాదించాము అనేది ముఖ్యము కాదు ఎంత సంతోషంగా ఉన్నాము అన్నది ముఖ్యం ఇలా ఎంతో మంది ధనికులు చాలా బాధలు పడ్డారు “డబ్బు”తనతో పాటు కొంత చెడును కూడా తీసుకుని వస్తుంది డబ్బు ఉంటే “అహంకారం”వస్తుంది ఆ అహంకారమే అన్ని అనర్థాలకు మూలకారణం అవుతుందిఇలా ప్రతివారికీ ఏవో దురదృష్టం కూడా ఉంటుంది కావున ఇతరుల ఆస్తులను గూర్చి”అసూయ” పడకూడదుఎంత చెట్టుకు అంత గాలి ఉంటుందిఈ విషయం మరచిపోకూడదుమనకు ఉన్న దానితో సంతోషిస్తూ మన తెలివితేటలతో ఎక్కువ సంపాదించే కృషి చేయాలిమనకు ఆకలి వేస్తూవుండటం,ఆకలి వేసినపుడు మంచి భోజనం, మంచి నిద్ర,ఒక ఇల్లు, సంఘంలో గౌరవ ప్రదమైన జీవితం,జీవిస్తూ ఉంటే మనము చాలా ‘భాగ్యవంతులం”, “అదృష్టవంతులం”కూడా దానికి తోడు ప్రశాంతమైన, ధర్మమార్గం లో జీవనం ఇవి ఉంటే అన్నీ ఉన్నట్లే
ఎవరికీ ఎప్పుడూ సుఖాలు ఉండవు సుఖపడినవారు కష్టాలు పడతారు కష్టపడిన వారు సుఖపడే అవకాశం కూడా ఉంటుంది కష్టపడేవారు హాయిగా భోజనం చేసి హాయిగా నిద్రపోతారు ఈ అవకాశం చాలా మంది ధనవంతులకు లేదు గదా
ఏ కష్టాలూ లేని వారి ఇంటి నుంచి గుప్పెడు బియ్యం తీసుకుని రాగలరా? ప్రయత్నించి చూడండిఇలా అసూయ పడతారనే శేషప్ప కవి సరళమైన తెలుగు పదాలతో ఇలా చెప్పారు(తల్లిగర్భమునుంచి ధనము తేడెవ్వడువెళ్ళి పోయెడినాడు వెంటరాదులక్షాధికారైన లవణమన్నమె గాని మెందు బంగారంబు మింగబోడు)ఏవస్తువయినా తాత్కాలికంగా సుఖాన్ని, ఆనందాన్ని ఇస్తుంది సుదీర్ఘకాలంలో ఎన్ని ఎక్కువ వస్తువులు ఉంటే అంత ఎక్కువ అశాంతి ఉంటుందికావాలంటే మీరు కూడా సేకరించి చూడండి ఎక్కువ డబ్బు సంపాదించినా కూడా అది కూడా అశాంతికి దారితీస్తుందిమన”కోరికలే”అన్ని “దుఃఖాలకు”మూలకారణం అని బుద్ధుడు ఎప్పుడో చెప్పాడు తక్కువ కోరికలతో తృప్తిగా హాయిగా సమాజంలో గౌరవప్రదంగా జీవించడం చాలా అదృష్టం.

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు కృషి అభినందనీయం

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 31( నిజం చెబుతాం )కాలనీలు బస్తీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు రాజకీయాలకతీతంగా క్రియాశీలక భూమిక పోషిస్తున్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రచురించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను అసోసియేషన్ కార్యాలయంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న క్రమంలో రోడ్లు జంక్షన్లు అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కాప్రా డివిజన్ గోపాల్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు హేమలత, నాయకురాలు మెరుగు సునీత, శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు బర్ల రామచంద్రారెడ్డి, శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి వర్గం సభ్యులు రావుల రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ తిరుమల్ రెడ్డి, కాలనీ మాజీ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ కుమారస్వామి, కోశాధికారి టి.వి.రమణారావు, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, నరసింహులు గౌడ్, సురేష్ యాదవ్, సంయుక్త కార్యదర్శి మాధవరెడ్డి, సిహెచ్ శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, వీణా దేవి, సలహాదారులు బాలకృష్ణ యాదవ్, మహేందర్ రెడ్డి, ఎస్ కే అబ్దుల్, కార్యవర్గం సభ్యులు నరసింహులు, గీత తదితరులు పాల్గొన్నారు.

# రంగోలి.. ఆనందకేళి



కిటకిలాడిన రంగుల దుకాణాలు బారులు తీరిన మహిళలు నూతన సంవత్సరానికి తమదైన శైలిలో స్వాగతం పలికేందుకు ఆడపడుచులు రంగుల దుకాణాల వద్ద బారులు తీరారు.వేచి చూసి మరి తమకిష్టమైన రంగులు కొనుగోలు చేశారు.చర్ల మండల కేంద్రంలో ఎక్కడ చూసినా రంగుల దుకాణాల వద్ద మహిళ మనులే దర్శనమిచ్చారు.ఈ దృశ్యాలు మంగళవారం కనువిందు చేశాయి

# అయ్యప్ప స్వాములకు ఇరుముడి సామాగ్రిని అందజేసిన కాంగ్రెస్ జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ గండ్ర శ్రీకాంత్ రావు



– గత రెండు సంవత్సరాలనుండి సామాగ్రి ని అందజేయడం చాలా సంతోషం గా ఉంది వెల్టూర్ డిసెంబర్ 31(నిజం చెపుతాం )వెల్గటూర్ లో గల అయ్యప్పస్వామి దీక్ష స్వాములు జనవరి 2న శబరిమలకి వెళ్తున్న దృష్ట్యా జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీకాంత్ రావు మంగళవారం ఇరుముడికి సంబందించిన దుప్పట్లు, టవల్, పాలను 36 మంది స్వాములకు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలనుండి ఇరుముడి సామాగ్రిని అందజేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురుస్వాములు శ్రీనివాస్, నరేష్, రామస్వామి, రంజిత్ రావు, రమణ మేస్త్రి, రాజేందర్, భరత్ మరియు అయ్యప్ప స్వాములు, మాజీ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే సిక్స్ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు




మంచిర్యాల (శ్రీరాంపూర్ (నిజం చెపుతాం) డిసెంబర్ 31 ఆర్కే సిక్స్ కుటుంబ సభ్య ఐ ఎన్ టి యు సి తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ సంవత్సరం ప్రతి ఒక్క కార్మికుడికి అష్ట ఐశ్వర్యాలు ఆరోగ్యం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేఫ్టీతో పనిచేయాలని ఐ ఎన్ టి యు సి తరపున కోరుకోవడం జరుగుతుంది నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆర్కే సిక్స్ ఫీట్ కార్యదర్శి వేల్పుల ప్రవీణ్

# ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మంచిర్యాల జిల్లా(నిజం చెబుతాం) డిసెంబర్ 31 మంచిర్యాల పట్టణంలోని స్థానిక కాలేజీ రోడ్డులో గల ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్ లో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సర ప్రారంభం యొక్క ప్రాముఖ్యతను అలవర్చుకోవలసిన మంచి విషయాలను విద్యార్థులకు వివరించారు గడచిన సంవత్సరంలో ఉన్నత శిఖరాలను చేరాలని వారు విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 31( నిజం చెబుతాం )మంగళవారం రామంతపూర్ లోని %జఅ%స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల లో ఏ=ర్పాటు చేసిన ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా హాజరై పట్టాలను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ సురేష్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్, ప్రశాంత్ గౌడ్,